క్లుప్తంగా

వైఎస్సార్ సీపీలోకి టీడీపీ నాయకులు



బొర్రంపాలెంలో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన నాయకులు

టి.నరసాపురం: బొర్రంపాలెంలో మాజీ ఎంపీటీసీతో పాటు పలువురు టీడీపీ నాయకులు వైఎస్సార్ సీపీలో సోమవారం చేరారు. వీరిలో మాజీ ఎంపీటీసీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మారుమూడి చిన వెంకటేశ్వరరావు, సకలాబత్తుల వెంకటేష్, గుమ్మళ్ల నాగేశ్వరరావు, చావా వీరరాఘవులు, బండి చిన్న, మాండ్రు ప్రతాప్, తదితరులు ఉన్నారు. వారికి మాజీ ఎంపీపీ కొత్త ప్రకాష్‌బాబు, పార్టీ నాయకులు పెండ్యాల అభిషేక్‌లు కండువా కప్పి వారిని వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సర్వేశ్వరరావు, పాండురంగ, తోట గంగాధర్, కర్రే జక్కయ్య, కలపర్తి మునేశ్వరరావు, కలపర్తి రామకృష్ణ, రాజబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఊపందుకున్న ఎన్నికల ప్రచారం



ద్వారకాతిరుమలలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

ద్వారకాతిరుమల: ఎన్నికల సమయం దగ్గర పడటంతో మండలంలో వైఎస్సార్ సీపీ నేతల ఇంటింటి ప్రచారం ఊపందుకుంది. మండల కేంద్రమైన ద్వారకాతిరుమలతో పాటు రామన్నగూడెం, గొల్లగూడెం, పంగిడిగూడెం, ఎం.నాగులపల్లి, పి.కన్నాపురం, నారాయణపురం, ఐఎస్ రాఘవాపురం, ఐఎస్ జగన్నాథపురం, రామసింగవరం, జి.కొత్తపల్లి, సీహెచ్ పోతేపల్లి తదితర గ్రామాల్లో సోమవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. నవరత్న పథకాల ద్వారా ప్రజలకు చేకూరిన లబ్ధిని వివరించారు. మళ్లీ జగనన్నను సీఎం చేసుకుంటేనే పథకాలు కొనసాగుతాయని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల యూత్ అధ్యక్షుడు పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు అచ్యుత ఏసుబాబు, అంబటి గాంధీ, బొండాడ సాత్యకిరావు, ఉక్కుర్తి వెంకట్రావు, రుద్ర శివాజీ, పొనమాల ఉమామహేశ్వరరావు, చెన్నూరి రామకృష్ణ, దూలపల్లి ప్రసాద్, పీవీ బ్రదర్స్, రామాయణం నాగాచారి, వెజ్జు వేణు, చిలుకూరి వెంకన్న, పైడిపాటి సత్యన్నారాయణ, టోకూరి రాంబాబు, ఉప్పల కిషోర్, టోకూరి మధు, పాడుదోలు లోకేంద్ర తదితరులు ఉన్నారు.

కారుమూరిపై దాడికి ఖండన



కారుమూరిపై దాడిని ఖండిస్తున్న గురునాథరావు

జంగారెడ్డిగూడెం: వైఎస్సార్‌సీపీ ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌పై టీడీపీ శ్రేణులు చేసిన రాళ్ల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని వైఎస్సార్‌సీపీ పోలవరం నియోజకవర్గ పరిశీలకులు జెట్టి గురునాథరావు అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నూజివీడు నియోజకవర్గం ముసునూరు వెళుతుండగా సునీల్‌కుమార్‌పై టీడీపీ నాయకులు, కార్యకర్తలు దుర్మార్గంగా రాళ్ల దాడి చేశారన్నారు. ఓడిపోతున్నామనే అభద్రతా భావంతోనే వారు వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని విమర్శించారు. రాబోయేది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే అని, దీనికి టీడీపీ చేస్తోన్న దాడులే నిదర్శనమని చెప్పారు. జట్టి వెంట పార్టీ జిల్లా కార్యదర్శి ముప్పిడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఈబీ దాడులు



బెల్లపు ఊట ధ్వంసం చేస్తున్న సిబ్బంది

చింతలపూడి: ఎన్నికల నేపథ్యంలో చింతలపూడి ఎస్ఈబీ స్టేషన్ పరిధిలో సోమవారం దాడులు నిర్వహించామని ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ డీఎస్ఎస్‌వీ ప్రసాద్ తెలిపారు. కంచనగూడెంలో పీకా వెంకటనాగరాజును అరెస్టు చేసి, 10 లీటర్ల నాటుసారా సీజ్ చేశామని, 500 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం చేశామని చెప్పారు. నాగిరెడ్డిగూడెంలో 900 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం చేసి, 20 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. దాడుల్లో ఎస్సై ఆర్ మోహన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రగతి పథంలో జంగారెడ్డిగూడెం

జంగారెడ్డిగూడెం: వైఎస్సార్ సీపీ హయాంలో జంగారెడ్డిగూడెం పట్టణం ప్రగతి పథంలో దూసుకుపోతుంది. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సహకారంతో పట్టణంలో సుమారు రూ.23 కోట్ల అభివృద్ధి పనులు పూర్తిచేశారు. రూ.16 కోట్లతో సీసీ, బీటీ రోడ్లు నిర్మించారు. రూ.3 కోట్లు వెచ్చించి ఊరచెరువు ప్రాంతంలో ఇళ్ల ముంపు సమస్య పరిష్కారానికి వెడల్పయిన భారీ సీసీ డ్రెయిన్‌తో పలు వార్డుల్లో సుమారు 25 డ్రెయిన్లు నిర్మించారు. రూ.3 కోట్లతో యూపీహెచ్‌సీ, కమ్యూనిటీ హాళ్లు, వివిధ రకాల భవనాలు నిర్మించారు. మంచినీటి ఎద్దడి లేకుండా సుమారు రూ.28 లక్షలతో పైప్‌లైన్‌లు ఏర్పాటు చేశారు. అందరి సహకారంతో జంగారెడ్డిగూడెం పట్టణాభివృద్ధి సాధ్యమైందని మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన లక్ష్మి తెలిపారు. ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న రోడ్లు, డ్రెయిన్‌లు వంటి సమస్యకు పరిష్కారం చూపామన్నారు. భవిష్యత్తులో పట్టణాన్ని మరింత అభివృద్ధికి కృషిచేస్తామని ఆమె తెలిపారు.



బత్తిన లక్ష్మి, మున్సిపల్ చైర్‌పర్సన్



జంగారెడ్డిగూడెంలో నిర్మించిన వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రం



రూ.70 లక్షలతో నిర్మించిన సాలిపేట సీసీ రోడ్డు



రూ.74 లక్షలతో నిర్మించిన ఉప్పలమెట్ట, పరిమి టవర్స్ సీసీ రోడ్డు



రూ.70 లక్షలతో నిర్మించిన సూర్య కళాశాల సీసీ రోడ్డు



రూ.72 కోట్లతో నిర్మించిన బుట్టాయగూడెం రోడ్డు



ఊరచెరువు ప్రాంతంలో రూ.40 లక్షలతో నిర్మించిన సీసీ డ్రెయిన్



రూ.70 లక్షలతో నిర్మించిన త్రివేణీ కళాశాల, ఉప్పలమెట్ట బీటీ రోడ్డు

జగన్‌తోనే ప్రజల భూమికి భద్రత



ఎమ్మెల్యే తెల్లం బాలరాజు

బుట్టాయగూడెం: ప్రజల భూమికి భద్రత కల్పించడమే సీఎం జగన్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. సోమవారం సాయంత్రం దుద్దుకూరులో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై నారా చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ చేస్తున్న విష ప్రచారం సరికాదన్నారు. భూ యాజమాన్య హక్కుల చట్టంలో ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని చెప్పారు. భూ కొనుగోలు దారుల రక్షణకే ఈ చట్టాన్ని తీసుకొచ్చారని తెలిపారు. భూ రిజిస్ట్రేషన్ కోసం భూ టైటిలింగ్ ఆఫీసర్‌ను నియమిస్తారన్నారు. తహసీల్దార్ భూ టైటిల్ ఆఫీసర్ పర్యవేక్షణలో భూమి హక్కులను పరిశీలించి భూమిని కొనుగోలు చేసే యజమానికి ప్రభుత్వ హామీతో రిజిస్ట్రేషన్ చేస్తారని చెప్పారు. ఇప్పుడున్న పదుల సంఖ్యలో రికార్డులు అవసరంలేదని, భూమి హక్కులపై ప్రభుత్వం హామీ ఇవ్వడం వల్ల ఎటువంటి తేడా వచ్చినా భూ ఇన్సూరెన్స్ చట్టం ద్వారా ఆ యజమానికి నష్ట పరిహారం చెల్లిస్తారని వివరించారు. ప్రతి భూమి చుట్టూ హద్దులు నిర్ణయించేందుకే గతేడాది నుంచి ప్రతి గ్రామంలో సమగ్ర భూ సర్వే జిల్లా కలెక్టర్, తహసీల్దార్‌ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఇది రైతు, భూ యాజమాన్య భరోసా కోసం స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొట్టమొదటిసారిగా చేపట్టిన సమగ్ర సర్వే అని వివరించారు. దీనిపై కావాలనే చంద్రబాబు, పవన్ కళ్యాణ్, ఎల్లో మీడియాలు కుట్ర పూరిత ఆలోచనలు చేస్తూ ఐవీఆర్ఎస్ సర్వేలు చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని చెప్పారు. ఈ విధానాలు మానుకోకపోతే ప్రజలు తగిన బుద్ధి చెప్తారని ఆయన హెచ్చరించారు.

మజ్జిగ చలివేంద్రం

జంగారెడ్డిగూడెం: స్థానిక ఏరియా ఆసుపత్రి సమీపంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తడికమళ్ల తారకం ఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని సోమవారం ఆసుపత్రి వైద్యుడు వజ్రకిరణ్ ప్రారంభించారని మానవత కోశాధికారి ఇమ్మంది మాధవరావు తెలిపారు. కార్యక్రమంలో త్రిపుర రమేష్, లంక రఘురామ్, వెంకన్నబాబు, దిలీప్‌సూర్య తదితరులు పాల్గొన్నారు.

కూటమికి ఓటేస్తే సంక్షేమానికి చెల్లు చీటీ

ఎంపీ శ్రీధర్, ఎమ్మెల్యే అభ్యర్థి విజయరాజు

లింగపాలెం : మాయమాటలు చెప్పే టీడీపీ కూటమికి ఓటు వేస్తే సంక్షేమం, ఇప్పటి వరకు అందుతున్న పథకాలపై ఆశలు వదులుకోవాల్సి ఉటుందని ఎంపీ కోటగిరి శ్రీధర్ హెచ్చరించారు. సోమవారం లింగపాలెం మండలం కలరాయనగూడెంలో గ్రామ సర్పంచ్ చలగుళ్ల రవిబాబు, అయ్యపరాజుగూడెం గ్రామంలో మండల సచివాలయ కన్వీనర్ అన్నపనేని శాంతరావు, తోచలరాయుడుపాలెం గ్రామంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కొఠారి మోహన్‌ల ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ ఎంపీ శ్రీధర్, ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు కె.సునీల్ కుమార్ యాదవ్, కె.విజయరాజులు ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. వారు మాట్లాడుతూ అవినీతి లేని ప్రజా ప్రభుత్వాన్ని మరోసారి స్వాగతించాలని కోరారు. సీఎం జగన్‌తోనే మరింత సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని చెప్పారు. ప్రభుత్వం నుంచి మేలు జరిగితే ఓటు వేయండని జగన్ మోహన్‌రెడ్డి తప్ప దేశంలోని మరే నాయకుడూ అడగలేదన్నారు. ప్రతి ఒక్కరూ రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు, మహిళలు విజయరాజుకు, సునీల్ కుమార్‌కు హారతులిచ్చి, బాణసంచాకాల్చుతూ, తీన్‌మారుతో ఘనస్వాగతం పలికారు. పూలవర్షం కురిపించారు.



లింగపాలెం : తోచలకరాయుడుపాలెంలో ప్రచారం చేస్తున్న ఎంపీ శ్రీధర్, ఎమ్మెల్యే అభ్యర్థి విజయరాజు



లింగపాలెం : అయ్యపరాజుగూడెం చర్చిలో ప్రార్థనల్లో పాల్గొన్న అభ్యర్థులు సునీల్‌కుమార్, విజయరాజు

కుటమి జిమ్మికులు నమ్మని ప్రజలు

సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ జోరుకు కూటమి గల్లంతు అవ్వడం ఖాయమని, సూపర్ సిక్స్ అంటూ టీడీపీ ఇచ్చేజిమ్మిక్కు హామీలను ప్రజలు నమ్మడం లేదని వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్ అన్నారు. సోమవారం లింగపాలెంలో వైఎస్సార్‌సీపీ నేత బీవీఎస్ రెడ్డి ఆధ్వర్యంలో బారీ కార్ల ర్యాలీతో ఆయన అయ్యపరాజుగూడెం తరలివెళ్లారు. సునీల్‌కు, ఎమ్మెల్యే అభ్యర్థి విజయరాజులకు ప్రజలు ఘనస్వాగతం పలికారు. వీరు పలు చర్చిల్లో పాస్టర్‌ల ఆశీర్వాదాలు అందుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో రాష్ట్ర లెబర్ వెల్పేర్ బోర్డు వైస్ చైర్మన్ దయాల నవీన్‌బాబు, పార్టీ సీనియర్ నాయకులు భీమిరెడ్డి వెంకట సూరారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ మందలపు సాయిబాబు, జెడ్పీటీసీ వడ్లాని మరినాథ్‌రాజు, సర్పంచ్‌లు పింగుల శోభారాణి, డి.నిర్మల, ఎంపీటీసీ శిలారపు మేరీ, వైస్ ఎంపీపీ మట్టా సురేష్, రాష్ట్ర లిడ్ క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్, పార్టీ మండల అధ్యక్షుడు కొఠారి మోహన్, ముఖ్య నాయకులు ముసునూరి వెంకటేశ్వరరావు, ఓబిళ్లనేని ప్రభాకరావు, ఇనుగంటి సతీష్, ఏపూరి సూరిబాబు, కర్లపూడి ఆనంద్, కోటగిరి హరీష్, ధీరాజ్,యం సుమన్, సొసైటీల చైర్మన్లు ఉప్పలపాటి వరప్రసాద్, రెడ్డిన శ్రీను, ఏఎంసీ చూర్మన్ జగ్గవరపు జానకిరెడ్డి, నాయకులు రమేష్ రెడ్డి, కట్టా సత్యనారాయణ, మేకల రాజు, పి.వేమనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగన్ హయాంలో అర్హులందరికీ పథకాలు

జంగారెడ్డిగూడెం: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రాంతం, కులాలు, మతాలు చూడకుండా అన్ని వర్గాలకు సంక్షేమ పలాలు అందించారని మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి అన్నారు. జంగారెడ్డిగూడెం 17వ వార్డులో సోమవారం ఆమె గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కంభం విజయరాజు, కారుమూరి సునీల్‌కుమార్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, పార్టీ పట్టణ అధ్యక్షుడు చిటికెన అచ్యుతరామయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు వందనపు సాయి బాల పద్మ, రాష్ట్ర మహిళా కార్యదర్శి కాసర తులసి రెడ్డి, జిల్లా కార్యదర్శి ముప్పిడి శ్రీనివాసరావు, మేడవరపు విద్యాసాగర్, నాయకులు బత్తిన చిన్న, దుర్గాప్రసాద్, శంకు సురేష్, చలమాల శ్రీనివాసరావు, గెద్దాడ శ్రీనివాసరావు, కంచర్ల విష్ణు, మల్లిపూడి రవి, షేక్ అమీర్, కో ఆప్షన్ సభ్యులు వెంప ఐజి, పీపీఎన్ చంద్రరావు, వందనపు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఎన్నికల ప్రచారాలు

జంగారెడ్డిగూడెం రూరల్: మండలంలోని వాడవాడలా వైఎస్సార్ సీపీ శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శ్రీనివాసపురంలో సర్పంచ్ యడ్లపల్లి రాధిక, ఉప సర్పంచ్ పోల్నాటి శ్రీనివాసరావు, ఎంపీటీసీ జుజ్జవరపు తాతారావు, లక్కవరంలో సర్పంచ్ గెల్లా వెంకట రమణ, ఎంపీపీ కొదమ జ్యోతి, నాయకులు మల్లెల్లి సూర్యనారాయణ, కొదమ మేరీ సరోజిని, నిమ్మ గురునాధరెడ్డి వందనపు సూర్యప్రకాషరావు, దల్లి నాగేశ్వరరావు, నిమ్మ రామకృష్ణ, చల్లా రామకృష్ణ, పత్తి వీరాస్వామి, బందారు నాగేశ్వరరావు, పట్టెన్నపాలెంలో సర్పంచ్ పసుపులేటి రత్నకుమారి, సచివాలయ కన్వీనర్ పసుపులేటి నాగార్జునరావు, ఎంపీటీసీ రామిశెట్టి రాజు, ఆకుల చెల్లారావు, బందారు రాంబాబు, బల్లే అశోక్, బల్లే రామకృష్ణ తదితరులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.



జంగారెడ్డిగూడెం : 17వ వార్డులో ప్రచారం

వైఎస్సార్ సీపీతో ప్రజలకు మరింత మేలు

కామవరపుకోట: సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, ప్రజలకు మరింత మేలు జరగాలన్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తేనే సాధ్యపడుతుందని జెడ్పీటీసీ కడిమి రమేష్ అన్నారు. సోమవారం తడికలపూడి గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలను గ్రామస్తులుకు వివరిస్తూ ఫ్యాను గుర్తుకు ఓట్లేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని జెడ్పీటీసీ రమేష్ కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కొత్తపల్లి రజిని శ్రీనివాస్, గంగుల కడియాలు, కొండపల్లి ధర్మరాజు, నిట్ట తాతీష్, మద్దుల ఆశీర్వాదం, బొట్ల రఘు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



జంగారెడ్డిగూడెం రూరల్: శ్రీనివాసపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన పార్టీ శ్రేణులు



కామవరపుకోట : తడికలపూడిలో జెడ్పీటీసీ కడిమి రమేష్, పార్టీ శ్రేణుల ప్రచారం

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో రైతులకు మేలు

టి.నరసాపురం: ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వల్ల భూ యజమానులకు, రైతులకు ఎంతో మేలు జరుగుతుందని జెడ్పీటీసీ సామంతపూడి బాల సూర్యనారాయణరాజు అన్నారు. టి.నరసాపురం మండలం వల్లంపట్ల పంచాయతీ సాయంపాలెంలో సోమవారం రాత్రి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి తెల్లం రాజ్యలక్ష్మి, కారుమూరి సునీల్‌కుమార్‌లను గెలిపించాలని కోరారు. ఆయన వెంట ఎంపీటీసీ ప్రసాదరెడ్డి, నాయకులు తరుణ్ అశోక్‌రెడ్డి, సూర్యచంద్రం తదితరులు పాల్గొన్నారు.



టి.నరసాపురం : సాయంపాలెంలో ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ సామంతపూడి

మళ్లీ జగనే సీఎం కావాలి

పోలవరం రూరల్: మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రావాలని ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బుగ్గా మురళీకృష్ణ కోరారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు తెల్లం రాజ్యలక్ష్మి, సునీల్‌కుమార్‌ల గెలుపు కోరుతూ పోలవరం మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గ్రామంలో స్థానిక నాయకులు, బూత్ కన్వీనర్‌లతో కలిసి ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు.



పోలవరం రూరల్: పోలవరంలో ప్రచారం చేస్తున్న బుగ్గా మురళీకృష్ణ



బుట్టాయగూడెం : ప్రచారం చేస్తున్న సర్పంచ్ వెంకాయమ్మ, నాయకులు

గిరిజన గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం

బుట్టాయగూడెం: ఏజెన్సీ గిరిజన గ్రామాల్లో వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా నిర్వహిస్తోంది. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టోను వివరించడంతోపాటు ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు తెల్లం రాజ్యలక్ష్మి, కారుమూరి సునీల్ కుమార్ యాదవ్‌లను గెలిపించాలని నాయకులు కోరుతున్నారు. బుట్టాయగూడెంలో సర్పంచ్ తెల్లం వెంకాయమ్మ, పార్టీ సీనియర్ నాయకులు ఆరేటి సత్యనారాయణ, జీసీసీ స్టేట్ కార్పొరేషన్ మెంబర్ తెల్లం చిన్నారావు, ఎంపీటీసీ తెల్లం రమణ, నక్కా శివాజీ, సోషల్ మీడియా కన్వీనర్ దొండపాటి బాలు, దోరేపల్లి త్రిమూర్తులు, తదితరులు ప్రచారం చేశారు. అంబేద్కర్ నగర్ కాలనీలో వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు కరాటం కృష్ణ స్వరూప్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ గెలిస్తేనే పథకాలు కొనసాగుతాయన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

జంగారెడ్డిగూడెం: స్థానిక పేరంపేట రోడ్డు, మెట్ట మీద ఉన్న సబ్‌స్టేషన్ల పరిధిలో లైన్ల మధ్య చెట్ల కొమ్మల తొలగింపు నిమిత్తం మంగళవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏపీఈపీడీసీఎల్ ఈఈ పి.రాధాకృష్ణ తెలిపారు. మారుతి నగర్, ఏలూరు రోడ్డు, కొత్త బస్టాండ్, విజయలక్ష్మి కాలనీ, కోర్టు ఏరియా, రామచంద్రాపురం ప్రాంతాల్లో ఉదయం 6 నుంచి 9 గంటల వరకు, రాజుల కాలనీ, బైపాస్ రోడ్డు ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేవదాయ ధర్మదాయ శాఖ

శ్రీ వేణుగోపాల స్వామి, శ్రీ సీతారామస్వామి వార్ల బుట్టాయిగూడెం రోడ్, జంగారెడ్డిగూడెం.

షాపులు లైసెన్సునకు టెండర్ కం బహిరంగ వేలం ప్రకటన

ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం మండలం, జంగారెడ్డిగూడెం నగర పంచాయితీలో గల శ్రీ వేణుగోపాలస్వామి, శ్రీ సీతారామస్వామి వార్ల [illegible] 3 సంవత్సరములు కాలమునకు [illegible] ది.17.05.2024 మధ్యాహ్నం 1.00 గంట నుండి [illegible] 1వ నెంబరు షాపు నుండి 2,4వ నెంబరు షాపులు [illegible] బహిరంగ వేలం పాట జరుపబడును. [illegible]

క్ర.సం	సర్వే నెం. మరియు డోర్.నెం.	విస్తీర్ణం	షాపు నెం.	చెల్లించవలసిన ప్రథమ ధరావత్తు సొమ్ము	వేలం పాట జరుగు ప్రదేశం,తేది,సమయం	షాపు కాల పరిమితి
1	శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానంకు చెందిన షాపు 1/330	13X8 గ	1	50,000/-	శ్రీ వేణుగోపాల స్వామి సన్నిధిలో ది.17.05.2024 మధ్యాహ్నం గం.1.00 నుండి	ది.01.07.2024 నుండి ది.31.06.2027 వరకు
2	శ్రీ సీతారామ స్వామి వారి దేవస్థానంకు చెందిన షాపు 1-2-115/1	12x8 అడుగులు	2	50,000/-		
3	శ్రీ సీతారామ స్వామి వారి దేవస్థానంకు చెందిన షాపు 1-2-115/3	12x8 అడుగులు	4	50,000/-		

పాట షరతులు : 1) ఈ వేలం జి.ఓ.యం.ఎస్.నెం.888 రెవెన్యూ (ఎండోమెంట్స్-1) డిపార్టుమెంట్, తేది.08.08.2003 మరియు జి.ఓ.యం.యస్.నెం.428 రెవెన్యూ (ఎండోమెంట్స్-1) తేది.09.11.2015 ను అనుసరించి [illegible] 10). టెండరు షెడ్యూలు ధర రూ.250/-లు ది.15.05.2024 తేది నుండి ది.16.05.2024 తేది వరకు దేవాలయం వద్ద విక్రయించబడును. [illegible] ది.17.05.2024 [illegible] గం.12.00ల నుండి గం.1.00ల వరకు స్వీకరించబడును. [illegible]

జంగారెడ్డిగూడెం
తేది.05.05.2024

కార్యనిర్వహణాధికారి
సెల్: 9908450979